# వేగుచుక్క

VC NEWS

పీడిత ప్రజల గొంతుక...

TELUGU DAILY NEWS

www.veguchukkanews.com

నిజామాబాద్ నవంబర్ 21 గురువారం 2024

వెల: రూ.3/- పేజీలు : 4 సంపుటి:02 సంచిక: 117

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD




"రుణమాఫీపై చర్చ చేద్దామా నీవెంత అభివృద్ధి చేశావో..నేనెంత చేశానో చర్చిద్దాం ...వేములవాడ రాజన్ననూ మోసం చేసిన కెసిఆర్"

# అసెంబ్లీకి వచ్చే దమ్ముందా కెసిఆర్

- పదేళ్లలో చేయలేని పనులు చేస్తుంటే నొప్పెందుకు
- స్థానిక ఎన్నికల్లో మీ సంగతి మరోమారు చూస్తాం
- కెటిఆర్ ఎందాక ఎగురుతాడో చూస్తా
- రంగనాయక్ సాగర్ భూముల్లో హరీష్ రావు ఫామ్‌హౌజ్
- అందరి లెక్కలు తీస్తున్నాం...అవినీతికి పాల్పడ్డవారి భరతం పడతాం
- వేములవాడ విజయోత్సవ సభలో సిఎం రేవంత్ విమర్శలు

2లో

అభివృద్ధిని అడ్డుకుంటున్న బిఆర్ఎస్ లగచర్లలో అధికారులపై దాడులు భూసేకరణ లేకుండా అభివృద్ధి అసాధ్యం భూసేకరణ కుట్రలో కెటిఆర్ ఊచలు లెక్కించాల్సిందే వేములవాడ సభలో సిఎం రేవంత్ ఘాటు వ్యాఖ్యలు

# అడ్డదారుల్లో సిఎం అయిన రేవంత్ రెడ్డి

**వరంగల్ మీటింగ్‌లో తిట్ల పురాణం తప్ప ఏముంది**

**కెసిఆర్ కలుపుమొక్క కాదు..కల్పవృక్షం**

**మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు**

మహబూబ్‌నగర్: సీనియర్ కాంగ్రెస్ నాయకులను తొక్కుకుంటూ అడ్డదారుల ముఖ్యమంత్రి అయ్యావు. గెలిచిన తర్వాత పేదలను రైతులను తొక్కుకుంటూ అధికారం అనుభవిస్తున్నావు. రేవంత్ రెడ్డి మాటల్లో శబ్దం ఎక్కువ విషయం తక్కువని అంటూ మాజీమంత్రి ఎమ్మెల్యే హరీశ్రావు విమర్శలు గుప్పించారు. వరంగల్ మీటింగ్‌లో తిట్ల పురాణం తప్ప ప్రజలకు, మహిళలకు పనికొచ్చే ఒక మాట కూడా సీఎం రేవంత్ రెడ్డి చెప్పలేదని మాజీ మంత్రి హరీశ్‌రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ కలుపు మొక్క కాదు కల్పవృక్షం అని స్పష్టం చేశారు. కురుమూర్తి దైవదర్శనం అనంతరం మీడియా సమావేశంలో హరీశ్ రావు

మిగతా 2లో




## హిమాచల్ భవన్ జప్తు.. కాంగ్రెస్ సర్కార్‌పై కేటీఆర్ సెటైర్లు

హైదరాబాద్: కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాలను కాకుండా.. బదులుగా సర్కస్‌లను నడుపుతోంది బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సెటైర్లు వేశారు. హిమాచల్‌లో రెండేళ్లుగా అధికారంలో ఉన్న కాంగ్రెస్.. తన చేతకాని ప్రభుత్వం వల్ల రాష్ట్రం తీసుకున్న అప్పును తీర్చలేక ఢిల్లీలో హిమాచల్ భవన్‌ను కోల్పోవాల్సి వస్తుందని విమర్శలు గుప్పించారు. గద్దెనెక్కడం కోసం అడ్డగోలు గారంటీలు ఇవ్వడం, చేతికందినన్ని అప్పులు చెయ్యడం, ఆఖరికి ఉన్న ఆస్తులు జప్తు చెయ్యించుకునే పరిస్థితికి రావడం



కాంగ్రెస్ అలవాటుగా మారిపోయిందని మండిపడ్డారు. మొన్న గారంటీలు అమలు చెయ్యలేక, గంజాయి కూడా అమ్మకునే పరిస్థితి హస్తానికి తలెత్తిందని కేటీఆర్ ధ్వజమెత్తారు. నేడు కాంగ్రెస్ చెల్లించాల్సిన అప్పు తేల్చకపోతే, డిల్లీలో హిమాచల్ భవన్‌ను జప్తు చేస్తాం అని హైకోర్టు తీర్పు ఇచ్చిందని పేర్కొన్నారు. ఇది ఎంత సిగ్గుచేటు అంటూ మండిపడ్డారు. తమ హామీలకు నిధులు సమకూర్చడం కోసం చట్టబద్ధంగా గంజాయిని విక్రయించడానికి కాంగ్రెస్ అనుమతి కోరిందని ప్రస్తావించారు. మరి తెలంగాణ ప్రజలకు ఇచ్చిన ఆరు హామీలను నెరవేర్చడానికి ఏం విక్రయిస్తారంటూ రాహుల్ గాంధీని ప్రశ్నించారు.

## గ్రూప్-1 నోటిఫికేషన్‌పై పిటిషన్‌ను విచారించిన హైకోర్టు 26వ తేదీకి కోర్టు వాయిదా



2లో



## కాంగ్రెస్ నేత చిదంబరానికి హైకోర్టులో ఊరట

2లో




## తమిళనాడు రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు

2లో



## ట్రక్కులకు నిప్పు పెట్టిన మావోయిస్టులు

2లో



## జూలూరుపాడులో నిలిచిపోయిన పత్తి కొనుగోళ్లు

2లో



2లో

## మాజీ ఐపీఎస్ అధికారిపై పరువు నష్టం దాఖలు చేశా : ఎన్సీపీ నేత సుప్రియా

వేగుచుక్క

# అప్పులపై తప్పుడు లెక్కలు..



అమరావతి: నాలుగు నెలల్లో ఆర్థిక సంవత్సరం ముగుస్తుందనగా బడ్జెట్ ప్రవేశపెట్టారని, అసలు లెక్కలు బయటపెట్టాల్సి వస్తుందనే ఆలస్యంగా పెట్టారని ఏపీ మాజీ సీఎం వైఎస్ జగన్ మండిపడ్డారు. చంద్రబాబు సర్కార్‌పై వైసీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కూటమి సర్కార్ అబద్ధాల మీద అబద్ధాలు చెబుతున్నారని విరుచుకుపడ్డారు.ముఖ్యంగా బడ్జెట్ చూస్తే బాబు ఆర్గనైజ్డ్ క్రైమ్ తెలుస్తున్నట్లు కనిపిస్తోందని, హామీలు ఎగ్గొట్టడానికి బాబు అబద్ధాలకు రెక్కలు కట్టారంటూ వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్ ఆరోపించారు. చంద్రబాబు అన్నీ వక్రీకరించి అబద్ధాలు చెబుతున్నారన్నారు. బాబు హయాంలో కన్నా వైఎస్సార్‌సీపీ హయాంలో తలసరి ఆదాయం పెరిగిందని జగన్ స్పష్టం చేశారు. జాతీయ సగటు కన్నా ఏపీ సగటు వృద్ధి రేటు ఎక్కువగా ఉందని తెలిపారు. లేని అప్పులు ఉన్నట్టుగా అబద్ధాలకు రెక్కలు కట్టి తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. అసెంబ్లీ సాక్షిగా చెప్పే మాటలకు పొంతన ఉండటం లేదన్న జగన్, వైఎస్సార్‌సీపీ అధికారంలో ఉండగా లక్షా 30వేలు ఉద్యోగాలు ఇచ్చామని, ఆర్టీసీలో 50 వేల ఉద్యోగులను రెగ్యులరైజ్ చేసి, ఆర్టీసీ కార్మికుల్లో వెలుగులు నింపామన్నారు. 2.66 లక్షల వలంటీర్ల నియామకాలు చేశామన్న జగన్, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఒక్క ఉద్యోగమైనా ఇచ్చారా? అని జగన్ ప్రశ్నించారు.వైసీపీ హయాంలో ఆరోగ్యశ్రీలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చామని, ఆరోగ్యశ్రీ చికిత్సలు పరిమితి 25 లక్షల రూపాయలకు పెంచామన్నారు. గత 4 నెలల నుంచి జీతాలు అందడం లేదని 108 ఉద్యోగాలు ధర్నాలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. ఆరు నెలల నుంచి కూటమి ప్రభుత్వం ఆరోగ్యశ్రీ బిల్లులు పెండింగ్ పెట్టారని విమర్శించారు. కూటమి ప్రభుత్వ పాలనలో ఆరోగ్యశ్రీని నిర్వీర్యం చేశారని వైఎస్ జగన్ నిప్పులు చెరిగారు. అసెంబ్లీ సాక్షిగా చంద్రబాబు అబద్ధాలు కొనసాగుతున్నాయన్న జగన్, 2019లో చంద్రబాబు దిగిపోయేనాటికి 2లక్షల 57వేల కోట్ల అప్పులు, 2019నాటికి ప్రభుత్వం గ్యారంటీగా ఉన్న అప్పులు 55వేల కోట్లు, మొత్తం కలిపి 3లక్షల 13వేల కోట్ల అప్పులు ఉన్నాయని జగన్ గుర్తు చేశారు. మేం దిగిపోయే నాటికి 4లక్షల 91వేల కోట్ల అప్పులు, ప్రభుత్వ గ్యారంటీ అప్పులు లక్షా 54వేల వేల కోట్లు, మొత్తం కలిపి 6లక్షల 46వేల కోట్ల అప్పులు మాత్రమే ఉన్నాయన్నారు. 2023 -24 కాగ్ రిపోర్ట్ కూడా 6లక్షల 46వేల కోట్ల అప్పులని చెప్పిందని స్పష్టం చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలు చేసే అప్పులు ప్రభుత్వ ఖాతాల్లోకి రావన్న జగన్, ప్రభుత్వ రంగ సంస్థల అప్పులు కలుపుకున్నా వైసీపీ హయాంలోనే తక్కువ అన్నారు. అందరూ కలిసి అబద్ధాలకు రెక్కలు కడుతున్నారని, అసెంబ్లీ సాక్షిగా అబద్ధాలు వల్లిస్తున్నారని జగన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబు హయాంలో ఒక్క నిరుపేదకు కూడా సెంటు స్థలం ఇవ్వలేదని విమర్శించిన జగన్, వైసీపీ హయాంలో 9లక్షల 2వేల ఇళ్లను మేం పూర్తి చేశామన్నారు. ఇంకో 11లక్షల ఇళ్లు నిర్మాణంలో ఉన్నాయని గుర్తు చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో హౌసింగ్ పథకం నిలిచిపోయింది. అంతేకాదు ప్రజలకు అవసరమైన పనులన్నీ స్థంభించిపోయాయని మండిపడ్డారు. రాష్ట్రంలో ప్రతి చోటా మాఫియా ముఠాలు బయలుదేరాయన్న జగన్, ఇసుక, మద్యం స్కామ్, పేకాట క్లబ్బులు తయారయ్యాయని ఆరోపించారు. హ్యూమన్ ట్రాఫికింగ్ పేరుతో మాపై దుష్ప్రచారం చేశారు. మా హయంలో 34 హ్యూమన్ ట్రాఫికింగ్ కేసులు నమోదయ్యాయని ఈ హోంమంత్రే స్వయంగా చెప్పారని జగన్ తెలిపారు.రాష్ట్రంలో అక్రమ అరెస్టులతో రాజ్యాన్ని నడుపుతున్నారని ఆరోపించిన జగన్, అక్రమ అరెస్టులు, థర్డ్ డిగ్రీ ప్రయోగాలతో భయోత్పాతం సృష్టిస్తున్నారన్నారు. న్యాయ ప్రక్రియను ఆలస్యం చేయడానికి ఎఫ్ఐఆర్ కూడా నమోదు చేయడం లేదన్నారు. సెన్సార్ బోర్డ్ అనుమతితో ఆర్జీవీ సినిమాలు తీసినా కేసులు పెడుతున్నారు. దళిత నేత నందిగం సురేష్‌పై కేసుల మీద కేసులు పెడుతున్నారని జగన్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

## తమిళనాడు రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు

తమిళనాడు: ఈశాన్య రుతుపవనాల ప్రభావంతో తమిళనాడు రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. రాజధాని చెన్నై సహా తూత్తుకుడి, తిరునల్వేలి, తిరువావూరు, నాగపట్నం, కరైకల్ సహా పలు జిల్లాల్లో రాత్రి నుంచి ఎడతెరిపిలేని భారీ వర్షం కురిసింది. దీంతో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. భారీ వర్షాల నేపథ్యంలో ప్రభుత్వం అప్రమత్తమైంది. ముందు జాగ్రత్త చర్యగా ఐదు జిల్లాల్లో పాఠశాలలకు సెలవు ప్రకటించింది. పరిస్థితి తీవ్రత దృష్ట్యా.. రామనాథపురం, తూత్తుకుడి, తిరునల్వేలి, తెన్కాసి, తిరువారూరు జిల్లాల్లో ఈరోజు పాఠశాలలకు సెలవు ప్రకటించారు. మరోవైపు కన్యాకుమారి జిల్లాలోని కన్యాకుమారి, పేచిపరై ప్రాంతాల్లోనూ విద్యా సంస్థలకు అధికారులు సెలవు ప్రకటించారు. కరైకల్‌లో పాఠశాలలు, కళాశాలలను మూసివేశారు. తూత్తుకుడిలో మాత్రం కేవలం స్కూల్స్‌కు మాత్రమే సెలవు ఇచ్చారు. కళాశాలలు యథావిధిగా కొనసాగనున్నాయి. రానున్న ఐదు రోజులు రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ అంచనా వేసింది. ఈ మేరకు అలర్ట్ ప్రకటించింది.

## కాంగ్రెస్ నేత చిదంబరానికి హైకోర్టులో ఊరట జనవరి 22కి వాయిదా

**న్యూఢిల్లీ:** ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ దాఖలు చేసిన ఎయిర్ సెల్ మ్యాక్సిస్ కేసులో కాంగ్రెస్ సీనియర్ నేత పీ.చిదంబరానికి ఢిల్లీలో హైకోర్టు ఊరటనిచ్చింది. ట్రయల్ కోర్టు విచారణపై ఢిల్లీ హైకోర్టు బుధవారం స్టే విధించింది. కాంగ్రెస్ నేత పిటిషన్‌పై ఈడీకి హైకోర్టు నోటీసులు జారీ చేసింది. మనీలాండరింగ్ కేసులో చిదంబరం, ఆయన తనయుడు కార్తీ చిదంబరంపై ట్రయల్ కోర్టులో ఈడీ దాఖలు చేసిన ఛార్జిషీట్‌ను పరిగణలోకి తీసుకొని నోటీసులు జారీ చేసింది. కేసు విచారణను జనవరి 22కి వాయిదా వేస్తున్నట్లు జస్టిస్ మనోజ్ కుమార్ ఓహ్రి పేర్కొన్నారు. ఈ కేసులో వివరణాత్మక ఉత్తర్వులు జారీ చేయనున్నట్లు తెలిపారు.

చిదంబరం తరపున సీనియర్ న్యాయవాది ఎన్ హరిహరన్, అర్షదీప్ సింగ్ ఖురానా, అక్షత్ గుప్తా వాదనలు వినిపించారు. మాజీ కేంద్రమంత్రిపై ప్రాసిక్యూషన్‌కు ఎలాంటి అనుమతి లేకపోవడంతో ప్రత్యేక న్యాయమూర్తి మనీలాండరింగ్‌కు సంబంధించిన ఛార్జిషీట్‌ను పరిగణలోకి తీసుకున్నారని.. ఆయనపై వచ్చిన ఆరోపణలు అధికారిక విధులతో సంబంధం లేదని.. ఈ కేసులో ప్రాసిక్యూషన్‌కు అనుమతి అవసరం లేదని ఈడీ న్యాయవాది అభ్యంతరాలు లేవనెత్తారు. ఈ క్రమంలో మధ్యంతర ఉపశమనం కల్పించాలని.. ట్రయల్ కోర్టులో కొనసాగుతున్న విచారణపై స్టే విధించాలని చిదంబరం కోరారు. ఎయిర్‌సెల్-మ్యాక్సిస్ కేసులో చిదంబరం, కార్తీలపై సీబీఐ, ఈడీ దాఖలు చేసిన చార్జిషీట్‌లపై ట్రయల్ కోర్టు నవంబర్ 27, 2021న విచారణ చేపట్టి, సమన్లు జారీ చేసింది. సీఆర్‌పీసీ సెక్షన్ 197 (1) ప్రకారం ప్రాసిక్యూషన్ కోసం అనుమతి పొందడం తప్పనిసరని.. ఈడీ ఇప్పటి వరకు ప్రాసిక్యూషన్‌కు అనుమతి తీసుకోలేదని చిదంబరం తరఫు న్యాయవాది వాదనలు వినిపించారు. ప్రస్తుతం, అభియోగాల పరిశీలన కోసం ట్రయల్ కోర్టు ఎదుట ప్రొసీడింగ్స్ ఫిక్స్ అయ్యాయని లాయర్ తెలిపారు. 2006లో చిదంబరం కేంద్ర ఆర్థిక మంత్రిగా ఉన్న సమయంలో ఎయిర్‌సెల్-మ్యాక్సిస్ ఒప్పందానికి అనుమతి లభించింది. ఆర్థిక మంత్రిగా చిదంబరం ఈ ఒప్పందాన్ని ఆమోదించేందుకు తనశక్తికి మించి ప్రయత్నించారని.. దాంతో కొందరికి లబ్ధి చేకూరిందనే ఆరోపణలున్నాయి. ఈ వ్యవహారంపై సీబీఐ కేసు నమోదు చేయగా.. మనీలాండరింగ్ నేపథ్యంలో ఈడీ సైతం రంగంలోకి దిగింది.

## ట్రక్కులకు నిప్పు పెట్టిన మావోయిస్టులు

న్యూఢిల్లీ: జార్ఖండ్‌లో బుధవారం రెండో దశ అసెంబ్లీ పోలింగ్ జరుగుతున్నది. అయితే ఆ ఎన్నికలకు ముందే మావోయిస్టులు అయిదు ట్రక్కులకు నిప్పు పెట్టారు. లతేహర్ జిల్లాలో ఈ ఘటన జరిగింది. హెరాంజ్ పోలీసు స్టేషన్ పరిధిలో ఉన్న లాత్ అటవీ ప్రాంతంలో రాత్రి 1.30 నిమిషాలకు ఈ ఘటన జరిగినట్లు పోలీసులు చెప్పారు. లతేహర్‌లో బొగ్గు ప్రాజెక్టు వద్ద రవాణా కోసం వాహనాలకు నిప్పు పెట్టారు. బొగ్గును ఖాళీ చేసి తిరిగి వస్తున్న ట్రక్కులకు నిషేధిత జార్ఖండ్‌లో ప్రస్తుతి కమిటీ నిప్పు పెట్టినట్లు తెలిసింది. ఘటన పట్ల విచారణకు ఆదేశించారు. వాహనాలను దహనం చేసిన కేసులో తనిఖీలు చేపడుతున్నట్లు ఎస్పీ కుమార్ గౌరవ్ తెలిపారు. సంఘటనా స్థలం వద్ద కరపత్రాలను వదలి వెళ్లారు. ట్యూబ్డ్ కోల్ ప్రాజెక్టు వద్ద పనులు సాగాలంటే తమతో చర్చలు జరపాలని ఆ కరపత్రంలో మావోయిస్టులు పేర్కొన్నట్లు ఎస్పీ తెలిపారు

## జూలూరుపాడులో నిలిచినపోయిన పత్తి కొనుగోళ్లు

### రహదారిపై బైఠాయించిన రైతులు.. ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం

భద్రాద్రి కొత్తగూడెం: ఆరుగాలం కష్టపడి పంటలు పండించి మార్కెట్‌కు తీసుకొస్తే అధికారులు కొనుగోళ్లు నిలిపివేయడంపై రైతన్నలు కన్నెర్ర చేశారు. వ్యాపారుల తీరును నిరస్తూ ఆందోళన చేపట్టారు. వివరాల్లోకి వెళ్తే.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు వ్యవసాయ ఉప మార్కెట్‌లో వ్యాపారులు పత్తి కొనుగోళ్లను నిలిపివేశారు. దీంతో అధికారులు, వ్యాపారుల నిబంధనలను నిరసిస్తూ రైతులు ఆందోళనబాట పట్టారు. జూలూరుపాడు రహదారిపై బైఠాయించి నిరసన తెలిపారు. రైతుల ఆందోళనతో భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. సుమారు 3 కిలోమీటర్ల మేర వాహనలు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని రైతులను బుజ్జగించే ప్రయత్నం చేశారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# అసెంబ్లీకి వచ్చే దమ్ముందా కెసిఆర్



**వేములవాడ:** ప్రజలనే కాదు.. వేములవాడ రాజన్ననూ కేసీఆర్ మోసం చేశారని సీఎం రేవంత్‌రెడ్డి ఆరోపించారు. రుణమాఫీని అభినందించాల్సింది పోయి విమర్శిస్తారా? మీరు చేసిన రుణమాఫీ.. మేము చేసిన రుణమాఫీ వివరాలు బయటకు తీసి చర్చకు పెడదాం. కేసీఆర్ అసెంబ్లీకి వస్తే రుణమాఫీ లెక్కలు తీసి చూపిస్తాం. పదేళ్లలో మీరు చేయలేని పని మేం చేస్తుంటే మీకు నొప్పి ఎందుకు? మీ నొప్పికి మా కార్యకర్తల దగ్గర మందు ఉంది.. త్వరలోనే పెడతారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మీ సంగతి తేలుస్తాం అంటూ సీఎం రేవంత్ రెడ్డి ఘాటు విమర్శలు చేశారు. తెలంగాణను దోచుకున్న కేసీఆర్‌ను గద్దె దించాలని సిరిసిల్ల పాదయాత్రలో నిర్ణయించుకున్నానని తెలిపారు. ప్రజా సంకల్పయాత్రలో భాగంగా వేములవాడ గుడిచెరువులో ఏర్పాటు చేసిన బహిరంగసభలో సీఎం రేవంత్ మాట్లాడారు. రూ.11వేల కోట్ల రుణమాఫీకి కేసీఆర్ ఐదేళ్లు తీసుకున్నారు. 25 రోజుల్లో 23 లక్షల కుటుంబాలకు రూ.18వేల కోట్ల రుణమాఫీ చేశాం అని వివరించారు. మిడ్‌మానేరు నిర్వాసితుల సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ ప్రాంతంలో వాయిదా పడుతూ వస్తున్న సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేస్తామన్నారు. ఈ నెల 30న మరోసారి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఇక్కడికి వచ్చి ప్రాజెక్టులపై సమీక్షిస్తారని సీఎం చెప్పారు. దేశానికి ప్రధానిని అందించిన గడ్డ కరీంనగర్. పరిపాలన ఎలా ఉంటుందో దేశానికి చూపిన తెలంగాణ బిడ్డ పీవీ నరసింహారావు అన్నారు. తెలంగాణ ఇస్తామని సోనియా గాంధీ ఇక్కడి నుంచే ప్రకటన చేశారు. తెలంగాణ బిల్లును ఆమోదింపజేయడంలో జైపాల్‌రెడ్డి కీలక పాత్ర పోషించారు. కాంగ్రెస్ పార్టీ మాట ఇస్తే ఎంత దూరమైనా వెళ్తుంది. పొన్నం ప్రభాకర్‌ను ఎంపీగా గెలిపిస్తే తెలంగాణ రాష్ట్రం సాధించారు. బండి సంజయ్‌ను రెండుసార్లు పార్లమెంట్‌కు పంపిస్తే కేంద్ర మంత్రి అయ్యారు కానీ, కరీంనగర్ జిల్లాకు కేంద్రం నుంచి చిల్లిగవ్వ అయినా తెచ్చారా అని ప్రశ్నించారు. కరీంనగర్ అభివృద్ధి కోసం ఎప్పుడైనా పార్లమెంట్‌లో మాట్లాడారా?అంతకు ముందు 3 సార్లు భారాస ఎంపీలను గెలిపిస్తే వాళ్లు కూడా కరీంనగర్‌కు చేసిందేమీ లేదన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత దేశంలోని ఏ రాష్ట్రం కూడా అధికారంలోకి వచ్చిన పది నెలల్లోనే 50వేల ఉద్యోగాలు ఇవ్వలేదు. 50వేల ఉద్యోగాలకు ఒక్కటి తగ్గినా ఎల్బీ స్టేడియం వేదికగా క్షమాపణ చెబుతానన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తే భారాస నేతలు తట్టుకోలేక పోతున్నారు. ఈ ఏడాది తెలంగాణలో కోటి 53 లక్షల మెట్రిక్ టన్నుల వడ్లు పండించారు.. అది మా గొప్పతనం కాదా? రూ.1.83 లక్షల కోట్లు ప్రజాధనాన్ని ప్రాజెక్టుల కోసం కేసీఆర్ ఖర్చు పెట్టారు. రంగనాయకసాగర్ వద్ద హరీశ్‌రావు ఫామ్‌హౌస్ కట్టుకున్నారు. భూసేకరణ కోసం తీసుకున్న భూమిని హరీశ్‌రావు పేరు మీదకు రాయించుకున్నారు. భూ బదలాయింపులపై హరీశ్‌రావు లెక్క చెప్పాలి.. అన్ని లెక్కలు తీయిస్తున్నాం. కొండపోచమ్మ నుంచి కేసీఆర్ ఫామ్‌హౌస్‌కు కాల్వ ద్వారా నేరుగా నీళ్లు వెళుతున్నాయి. ప్రజలు అధికారం ఇస్తే ఇదేనా మీరు చేసింది? డ్రగ్స్ తీసుకున్న వారు ఇంట్లో దొరికితే కేసు పెట్టకూడదా? బావ తాగి తందనాలు ఆడితే.. కేటీఆర్ ఎలా సమర్థిస్తారు? విదేశీ మద్యంతో దొరికితే కేసు పెట్టకూడదా? చట్టం అందరికీ సమానమే కేటీఆర్ అని హెచ్చరించారు. కేటీఆర్ ఉరుకులాటలు గమనిస్తూనే ఉన్నా.. ఎంత దూరం ఉరుకుతారో నేనూ చూస్తా. భూ సేకరణపై కుట్ర చేసినందుకు కేటీఆర్ ఊచలు లెక్కపెడతారు. నా నియోజకవర్గంపై కేసీఆర్‌కు ఎందుకంత కక్ష? నేనేమీ లక్ష ఎకరాలు సేకరించలేదు. సేకరిస్తానన్నది 4 గ్రామాల్లో 1100 ఎకరాలు మాత్రమేనని అన్నారు. పరిశ్రమలు వస్తే మా పిల్లలకు ఉద్యోగాలు వస్తాయని భూ సేకరణ చేస్తున్నాం. భూసేకరణకు అధికారులు వస్తే దాడి చేస్తారా? భూ సేకరణ చేయడం కేసీఆర్‌కు ఇష్టం లేదా? పరిశ్రమలు తెచ్చి మన పిల్లలకు ఉద్యోగాలు ఇవ్వకూడదా? భారాస అధికారంలో ఉన్నప్పుడు భూములు సేకరించలేదా? అభివృద్ధి జరగాలంటే భూ సేకరణ జరగాల్సిందే. అభివృద్ధి కోసం ఎవరో ఒకరు భూమి కోల్పోవాల్సిందే.

భూమి కోల్పోతున్న వారికి మూడు రెట్లు పరిహారం ఇవ్వాలని నిర్ణయించాం. చివరిగా చంద్రశేఖర్‌రావుకి ఒకటే చెబుతున్నా.. అసెంబ్లీకి రా..

సామి. 80వేల పుస్తకాలు ఏం చదివినవో మాట్లాడుదాం. ఒక్కసారి రా.. సామి.. వస్తే రోజంతా చర్చ చేద్దాం. అన్ని లెక్కలు తేలుద్దాం అని సీఎం అన్నారు. కార్యక్రమంలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, శ్రీదార్ బాబు, పొన్నం ప్రభాకర్,పొంగులేటి, కొండా సురేఖ, విప్ ఆది శ్రీనివాస్, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### అభివృద్ధిని అడ్డుకుంటున్న బిఆర్ఎస్

**వేములవాడ:** తెలంగాణలో సంచలనం సృష్టించిన వికారాబాద్ జిల్లా లగచర్లలో అధికారులపై దాడి ఘటనపై సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ అభివృద్ధికి అడ్డుపడుతోందని.. లగచర్లలో కొందరిని ఉసిగొల్పి కలెక్టర్, అధికారులపై దాడులు చేయించాని ఆగ్రహం వ్యక్తం చేశారు. గడ్డి కూడా మొలవని భూమిలో పరిశ్రమలు ఏర్పాటు చేస్తామంటే అడ్డుకుంటున్నారని మండిపడ్డారు. నా సొంత నియోజకవర్గం కొడంగల్‌లో ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు చేసేందుకు భూ సేకరణ చేస్తే.. రౌడీ మూకలను తయారు చేసి కలెక్టర్‌ను, అధికారులను కొట్టారు. కేసులు కడితే ఎందుకు కేసులు పెడుతున్నారని ప్రశ్నిస్తున్నారు. కేటీఆర్, హరీష్ రావు వైఖరిని కేసీఆర్ సమర్థిస్తున్నారా.. చెప్పాలన్నారు. పరిశ్రమలు, ప్రాజెక్టుల కోసం మీ ప్రభుత్వ హయాంలో భూ సేకరణ చేయలేదా, అలాగే ఇప్పుడు మేం కొడంగల్‌లో భూసేకరణ చేస్తే మీ కడుపు మంట ఎందుకని నిలదీశారు. గ్రామాల్లో మనకు ఉన్నా ఆత్మ గౌరవం భూమి అనే విషయం నాకు తెల్వదా.. కానీ భూ సేకరణ లేకుండా పరిశ్రమలు ఎలా ఏర్పాటు చేస్తారు..? అభివృద్ధి జరగాలంటే ఎవరో ఒకరు త్యాగం చేయాలి.

## స్టీల్ ప్లాంట్ కోసం ఏం చేశావు



**కడప:** కడప స్టీల్‌ప్లాంట్ శంకుస్థాపనలకే పరిమితమైందని, పదేళ్లు స్థానిక ఎంపీగా ఉన్న అవినాష్‌రెడ్డి కడప స్టీల్‌ప్లాంట్ కోసం ఏం చేశారని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్.షర్మిల ప్రశ్నించారు.పదేళ్లు స్థానిక ఎంపీగా ఉన్న అవినాష్‌రెడ్డి కడప స్టీల్‌ప్లాంట్ కోసం ఏం చేశారని నిలదీశారు. టెంకాయలు కొట్టి నిరసన తెలిపారు. బుధవారం కడపలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ ప్రజలు ఇలాంటి నాయకులను ఎన్నుకునే ముందు ఆలోచించుకోవాలని షర్మిల అన్నారు. గత ఐదేళ్లలో స్టీల్ ప్లాంట్ కోసం జగన్ చేసిందేమీ లేదన్నారు. కేవలం టెంకాయలు కొట్టే ఫ్యాక్టరీగానే గత పాలకులు తయారు చేశారన్నారు. కడప స్టీల్‌ప్లాంట్ శంకుస్థాపనలకే పరిమితమైందని, చెల్లి పెళ్లి చేయాలి మళ్లీ మళ్లీ అన్నట్లుగా తయారైందని ఎద్దేవా చేశారు. పేద ప్రజల కోసం, కడప ప్రాంత అభివఅద్ధి కోసం వైఎస్సార్ చిత్తశుద్ధితో దీన్ని తీసుకొచ్చారని అన్నారు. 10 వేల ఎకరాల్లో రూ.20 వేల కోట్ల పెట్టుబడితో 20 మిలియన్ల టన్నుల సామర్థ్యంతో స్టీల్ ప్లాంట్ నిర్మాణం చేపట్టాలన్నది ఆయన ఆశయమని, దీని ద్వారా 25 వేల మందికి ప్రత్యక్షంగా, లక్ష మందికి పరోక్షంగా ఉద్యోగాలు కల్పించేందుకు అవకాశముందని చెప్పారు. వైఎస్సార్ చనిపోయిన తర్వాత వచ్చిన నాయకులందరూ స్టీల్ ఎ÷-లాంట్ ఊసే లేకుండా చేశారని విమర్శించారు. సెయిల్ ద్వారానే ప్లాంట్ నిర్మించాలని విభజన హామీల్లో ఉందని గుర్తు చేశారు. 2014లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఉంటే నిర్మాణం జరిగి ఉండేదన్నారు. ఏపీ పట్ల బిజెపికి చిన్నచూపు ఉందని, ప్రత్యేక హోదాతో పాటు మిగిలిన హామీలను సైతం ఆ పార్టీ తుంగలో తొక్కిందని షర్మిల ధ్వజమెత్తారు. కడప ప్రాంత అభివఅద్ధికి స్టీల్ ఎ÷-లాంట్ నిర్మాణం కోసం ప్రభుత్వం తక్షణమే చర్యలు చేపట్టకపోతే కాంగ్రెస్ పార్టీ ఉద్యమబాట పడుతుందని, అవసరమైతే నిరవధిక నిరాహార దీక్షకూ సిద్ధం అని షర్మిల అన్నారు. ఇకపోతే సోషల్ మీడియాలో అసభ్యకర పోస్టులు పెట్టేవారిని కఠినంగా శిక్షించాలని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. తనతో పాటు వైఎస్ విజయమ్మ, సునీతపై పోస్టులు పెట్టించింది వైకాపా ఎంపీ అవినాష్‌రెడ్డి అని పోలీసులు నిర్ధరణకు వచ్చారని.. అలాంటప్పుడు ఆయన్ను ఎందుకు విచారించడం లేదని ప్రశ్నించారు. వైకాపా 'సోషల్ సైకో' వర్రా రవీందర్‌రెడ్డి కేసులో అవినాష్‌ను విచారించి అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. సోషల్ మీడియాలో అసభ్యకర పోస్టులకు సజ్జల భార్గవరెడ్డి మూలకారణమన్నారు. ఆయన్ను ఎందుకు అరెస్ట్ చేయలేదని ప్రశ్నించారు. అసభ్య పోస్టుల వెనక ఎంత పెద్ద తలకాయలు ఉన్నా.. ఏ ప్యాలెస్‌లో దాక్కున్నా పోలీసులు వదిలిపెట్టవద్దు. పోస్టులు పెట్టిన వారిని మాత్రమే పోలీసులు పట్టుకుంటున్నారు. వారి వెనకున్న వారిని ఎప్పుడు అరెస్ట్ చేస్తారని ప్రశ్నించారు. తెర వెనకున్న వారిని వదిలేస్తే న్యాయం జరగదు.

## అడ్డదారుల్లో సిఎం అయిన రేవంత్ రెడ్డి



మాట్లాడారు. రేవంత్ రెడ్డి నిన్న వరంగల్ ప్రసంగంలో 50 సార్లు కేసీఆర్ పేరు జపం చేశాడు. ప్రజలు కేసీఆర్‌ను గుర్తు చేసుకుంటున్నారు. ఓటమి భయం మొదలై కేసీఆర్‌పై ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. కేసీఆర్‌కు రేవంత్ రెడ్డికి నక్కకు నాగలోకానికి ఉన్న వ్యత్యాసం ఉంది. ఈ రాష్ట్రానికి నువ్వు ముఖ్యమంత్రి అయ్యావు అంటే అది కేసీఆర్ పెట్టిన భిక్షనే. కేసీఆర్ ఆదేశిస్తే మూడుసార్లు రాజీనామా చేశాను. పంద్రాగస్టు లోపల పూర్తి రుణమాఫీ నువ్వు చేసుంటే రైతుల కోసం నేను రాజీనామా చేసేవాడిని. నిన్న వరంగల్ సభలో ఏదైనా ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేస్తారేమో అని ఆశపడ్డాను. పూర్తి రుణమాఫీ చేస్తానని చెప్తాడేమో అనుకున్నాము కానీ చెప్పలేదని హరీశ్‌రావు పేర్కొన్నారు. మహబూబ్ నగర్ బిడ్డనని చెప్పుకుంటూ మహబూబ్ నగర్ పేరును చెడగొడుతున్నాడు రేవంత్ రెడ్డి. మాటతప్పి పాలమూరు పేరు చెడగొడుతున్నాడు రేవంత్ రెడ్డి. రేవంత్ రెడ్డి అబద్దాల నోటికి మొక్కాలి. అబద్దాలు ఆడడమే రేవంత్ రెడ్డి డిఎన్ఏ. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఎవరు ఏమీ కోల్పోలేదు అని రేవంత్ రెడ్డి అంటున్నాడు. రైతుబంధు, కేసీఆర్ కిట్, న్యూట్రిషన్ కిట్, బతుకమ్మ చీరలు, దళిత బంధును ప్రజలు కోల్పోయారని హరీశ్‌రావు గుర్తు చేశారు.

## గ్రూప్-1 నోటిఫికేషన్‌పై పిటిషన్‌ను విచారించిన హైకోర్టు

**హైదరాబాద్:** గ్రూప్-1 నోటిఫికేషన్‌పై దాఖలైన పిటిషన్లను హైకోర్టు బుధవారం విచారించింది. విచారణ అనంతరం తదుపరి విచారణను నవంబర్ 26వ తేదీకి కోర్టు వాయిదా వేసింది. జీవో-29, ట్రాన్స్‌జెండర్ రిజర్వేషన్లు, లోకల్, నాన్ లోకల్ అంశాలపై దాఖలైన పిటిషన్లను హైకోర్టు డివిజన్ బెంచ్ విచారించింది. కోర్టు తీర్పు వెలువడే వరకు గ్రూప్-1 ఫలితాలు విడుదల చేయొద్దని పిటిషన్ల తరపు అడ్వకేట్స్ డివిజన్ బెంచ్‌ను కోరారు. ఇందుకు జడ్జిలు అంగీకరించారు. అయితే అన్ని కేసులు కలిపి వింటామని జడ్జిలు చెప్పారు. అన్ని పిటిషన్లను అదే వారంలో కంప్లీట్ చేద్దామని జడ్జిలు చెప్పినట్లు సమాచారం. ఈ పిటిషన్లపై కౌంటర్‌లకు ప్రభుత్వ తరపు అడ్వకేట్లు సిద్ధంగా ఉండాలని జడ్జిలు చెప్పారు. వాదనలకు పిటిషనర్ల తరపు అడ్వకేట్ సుధీర్‌కు కూడా అవకాశం ఇస్తామని జడ్జిలు వెల్లడించారు.

## మాజీ ఐపీఎస్ అధికారిపై పరువు నష్టం దాఖలు చేశా : ఎన్సీపీ నేత సుప్రియా

**ముంబై:** ఎన్సీపీ నేత సుప్రియా సూలే 2018లో బిట్‌కాయిన్ స్కామ్‌కు పాల్పడినట్లు మాజీ ఐపీఎస్ ఆఫీసర్ రవీంద్ర పాటిల్ ఆరోపించారు. కాంగ్రెస్ నేత నానా పటోల్ కూడా ఆ కుంభకోణంలో ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు. అయితే ఆ అంశంపై బుధవారం సుప్రియా సూలే రియాక్ట్ అయ్యారు. అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో ఆమె ఆ అంశంపై మాట్లాడారు. తనపై వచ్చిన ఆరోపణలను సుప్రియా ఖండించారు. మాజీ ఐపీఎస్ ఆఫీసర్‌పై పరువునష్టం కేసు దాఖలు చేసినట్లు ఆమె వెల్లడించారు. అన్ని ప్రశ్నలకు సమాధానం ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నట్లు సుప్రియా తెలిపారు. 2018లో బిట్‌కాయిన్ స్కామ్ డబ్బులతో ఎన్నికల ప్రచారం నిర్వహించినట్లు సూలేపై ఆరోపణలు ఉన్నాయి. అయితే ఓటర్లను దృష్టి మళ్లించేందుకు ప్రయత్నిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు.

## గచ్చిబౌలి సిద్ధిక్‌నగర్‌లో ఒరిగిపోయిన భవనం

హైదరాబాద్: నగరంలోని గచ్చిబౌలి సిద్ధిక్‌నగర్‌లో ఒరిగిపోయిన భవనాన్ని జీహెచ్ఎంసీ అధికారులు కూల్చివేత చేటపట్టారు. చుట్టుపక్కల భవనాలకు ఎటువంటి నష్టం కలుగకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. హైడ్రా బాహుబలి జాక్ క్రషర్‌తో అధికారులు భవనాన్ని కూల్చివేస్తున్నారు.అయితే పక్కనే పెద్ద పెద్ద గుంతలు తీయడంతో ఈ భవనం గత రాత్రి ఒక్కసారిగా పక్కకు ఒరగడంతో ప్రజలు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. భవనం పూర్తిగా డ్యామేజ్ అయినట్లు ఇంజనీరింగ్ నిపుణులు గుర్తించారు. ఈ విషయంపై జీహెచ్ఎంసీ టౌన్‌ప్లానింగ్ అధికారులకు రిపోర్టు ఇచ్చారు. ఈ నేపథ్యంలో భవనాన్ని కూల్చివేయాలని అధికారులు నిర్ణయించారు. ఇందులో భాగంగానే భవనంలో ఉన్నవారిని ఖాళీ చేయించి కూల్చివేతల పక్రియను మొదలుపెట్టారు. గతంలో బహదూర్‌పూరా, జీడిమెట్లలో కూడా ఇలాంటి ఘటనలు చోటు చేసుకున్న విషయం తెలిసిందే.

వేగుచుక్క

# అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ పాలన.











## ప్రజా పాలన విజయోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే భూపతిరెడ్డి.

## పాల్గొన్న కలెక్టర్, సహకార సంఘాల యూనియన్ చైర్మన్ మానాల, అదనపు కలెక్టర్లు.

## ధూం..ధాంగా సాగిన కళా ప్రదర్శనలు ప్రతిబింబించిన తెలంగాణ సంస్కృతి.

**వేగుచుక్క న్యూస్,నిజామాబాద్, నవంబర్ 20**

ప్రజల ఆమోదంతో ఏర్పాటైన తెలంగాణ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి,సంక్షేమానికి పాటుపడుతూ జనరంజక పాలనను అందిస్తోందని నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ శాసన సభ్యులు డాక్టర్ ఆర్.భూపతి రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రగతి కోసం అహరహం శ్రమిస్తున్న ప్రజా ప్రభుత్వానికి ప్రజలందరూ మద్దతుగా నిలుస్తూ ఆశీర్వదించాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పాటై ఏడాది పూర్తి చేసుకుంటున్న సందర్భంగా నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో బుధవారం సాయంత్రం నిర్వహించిన ప్రజాపాలన విజయోత్సవ సంబురాలు ఘనంగా జరిగాయి. అట్టహాసపు ఏర్పాట్లతో ఆహ్లాదకర వాతావరణంలో సాగిన కళాయాత్ర ప్రదర్శనలో అంతడుపుల నాగరాజు బృందం ఆటపాటలతో తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను చాటుతూ, ప్రభుత్వ సంక్షేమ పాలనను ఆవిష్కరింపజేశారు. ముఖ్య అతిథులుగా నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే ఆర్.భూపతి రెడ్డి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, అదనపు కలెక్టర్ అంకిత్, అసిస్టెంట్ కలెక్టర్ సంకేత్, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ రెడ్డి, ఆర్డీఓ రాజేంద్రకుమార్, మెప్మా పీడీ రాజేందర్, అన్ని శాఖల జిల్లా అధికారులు, పెద్ద సంఖ్యలో మహిళలు, యువతీయువకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొని ఎంతో ఆసక్తి తో కళాకారుల ప్రదర్శనలను తిలకించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూపతిరెడ్డి మాట్లాడుతూ, అధికారం చేపట్టిన పది నెలల వ్యవధిలోనే ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేసిన ఘనత తమ ప్రభుత్వానికే దక్కిందన్నారు. రాష్ట్రంలో పదేళ్ల పాటు కొనసాగిన అప్రజాస్వామిక, కుటుంబ పాలనతో విసిగివేసారిన ప్రజలు, ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రజా ప్రభుత్వాన్ని అధికారంలోకి తెచ్చారని అన్నారు. ఇచ్చిన ప్రతి హామీకి కట్టుబడి ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని గుర్తు చేశారు. ప్రభుత్వం ఏర్పడిన 48 గంటలలోనే ఆరు గ్యారంటీలలో రెండు గ్యారంటీలను అమలు చేసిందని అన్నారు. మహాలక్ష్మి పథకం కింద రాష్ట్రంలో మహిళలు, ట్రాన్స్ జండర్లకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించిందని, రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం కింద ఉచితంగా అందించే వైద్య సేవల పరిమితిని 5 లక్షల నుంచి 10 లక్షల రూపాయలకు ప్రభుత్వం పెంచిందన్నారు. ఈ పథకం కింద అందించే చికిత్సల సంఖ్యను కూడా 1835 కి పెంచిందని ఎమ్మెల్యే వివరించారు. ప్రగతి భవన్ ను మహాత్మా జ్యోతిరావు పూలే ప్రజాభవన్ గా మార్చి, ప్రజల సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరించేందుకు "ప్రజావాణి"కి శ్రీకారం చుట్టి, వారంలో రెండు రోజులు ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తోందని తెలిపారు. 500 రూపాయలకే వంటగ్యాస్ సిలెండర్ సరఫరా, గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్ల కంటే తక్కువ విద్యుత్ వినియోగిస్తున్న గృహాలకు ఉచిత విద్యుత్ అందిస్తోందని తెలిపారు. గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్ల కంటే తక్కువ విద్యుత్ వినియోగిస్తున్న గృహాలకు ఉచిత విద్యుత్ ను అందిస్తోందని, ఈ పథకం కింద జిల్లాలో ఆయా కుటుంబాలకు రూ. 75.81 కోట్ల మేరకు లబ్ధి చేకూరిందన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు తో పాటు అన్ని శాఖల జిల్లా అధికారులు, పెద్ద సంఖ్యలో మహిళలు, యువతీయువకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# బాలల హక్కుల పరిరక్షణకు పాటుపడాలి.

## - జిల్లా జడ్జి శ్రీమతి కుంచాల సునీత.



**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్, నవంబర్ 20:**

బాలల హక్కుల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని జిల్లా జడ్జి కుంచాల సునీత అన్నారు..మహిళా శిశు సంక్షేమ శాఖ బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో బుధవారం స్థానిక జిల్లా కోర్టులోని జిల్లా న్యాయ సేవ సాధికారత సంస్థ సమావేశ మందిరంలో బాలల హక్కుల వారో త్సవాలు ముగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా జడ్జి కుంచాల సునీత మాట్లాడుతూ, బాలల హక్కుల పరిరక్షణ కోసం అందరూ కలిసికట్టుగా పాటుపడాలని అన్నారు పిల్లలు అన్ని హక్కుల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని, బాల్యం అంటే వారి శారీరక మరియు మానసిక అపరి పక్వత సమయంలో పిల్లలకు రక్షణ, సంరక్షణ, చట్టపరమైన రక్షణ చాలా అవసరం అన్నారు.బాలల హక్కుల్లో భాగంగా జీవించే హక్కు, గుర్తింపు, అభివృద్ధి, విద్య, వినోదం అన్ని రంగాలలో వారికి తోడ్పాటు అందించాలని కోరారు. పిల్లలను అక్రమ రవాణా, హింస, బాల కార్మికులుగా దుర్వినియోగం కాకుండా చూడాల్సిన బాధ్యత మనందరి పైన ఉందని తెలిపారు. బాలలపై వేధింపులను అరికట్టడానికి రక్షణ కవచంగా పనిచేయాలని కోరారు.ఈ సందర్భంగా మహిళా కమిషన్ సభ్యులు శ్రీమతి సుదం లక్ష్మి మాట్లాడుతూ అమ్మాయిలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని ప్రభుత్వం తరపున అందించే ఫలాలను సద్వినియోగం చేసుకోవాలని, లైంగిక వేధింపులు గురి కాకుండా చూడాలని కోరారు. క్రీడలు చదువు సాంకేతిక రంగాలలో అమ్మాయిలు ముందంజలో ఉన్నారని తెలిపారు.

జిల్లా సంక్షేమ అధికారి శ్రీమతి షేక్ రసూల్ బి మాట్లాడుతూ, జిల్లాల్లో ఆరు చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూషన్ ఉన్నాయని, ఇందులోనీ పిల్లలను వారం రోజులపాటు ఆటల పోటీలను నిర్వహించడం జరిగిందని తెలిపారు. మత్తు పదార్థాల వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. అనంతరం ఆట పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. మానవతా సదన్, బాలసదనం పిల్లల సాంస్కృత కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సాధికారిక సంస్థ కార్యదర్శి గౌరవ శ్రీమతి పద్మావతి, డీసీపీ బసవ రెడ్డి, డిసిపిఓ చైతన్యకుమార్, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు రాజేందర్, స్నేహ సొసైటీ సిద్దయ్య,సాధన ఎన్జీవో కోఆర్డినేటర్ మధు, డిసిపియు చైల్డ్ లైన్ సిబ్బంది, గుమ్మడి ఫౌండేషన్ సదానంద రెడ్డి ఆశ్రమ సిబ్బంది పాల్గొన్నారు.






# ఓల్డ్ విద్యాశాఖ స్థలంను కోర్టుకు కేటాయించాలి.

## - రూరల్ ఎమ్మెల్యేకు బార్ అసోసియేషన్ వినతి.

**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్, నవంబర్ 20:**

జిల్లా న్యాయవ్యవస్థ కార్యాలయాల అవసరాలరీత్య ఓల్డ్ విద్యాశాఖ ఖాళీ స్థలాన్ని కేటాయించాలని నిజామాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మల్లెపూల జగన్ మోహన్ గౌడ్ నిజామాబాద్ రూరల్ శాసన సభ్యులు రేకులపల్లి భూపతి రెడ్డికి వినతిపత్రాన్ని సమర్పించారు. బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యలయంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్ ధర్పల్లి రాజేశ్వర్ రెడ్డి, చీఫ్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ రాజ్ కుమార్ సుబేధార్, బార్ ప్రధాన కార్యదర్శి వసంత్ రావు, లైబ్రరీ కార్యదర్శి పిల్లి శ్రీకాంత్, సీనియర్ న్యాయవాదులు ఎమ్. సుదర్శన్ రెడ్డి, ఆశా నారాయణ, జి. పి.ఎస్ ప్రభాకర్ రెడ్డి, శ్యామ్ బాబు లతో కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. జిల్లాకోర్టు ప్రాంగణంలో కోర్టుల సంఖ్య పెరిగిందని దానికి అనుగుణంగా కోర్టు సిబ్బంది, న్యాయవాదులు, కక్షిదారుల సంఖ్య కూడా అదే స్థాయిలో పెరిగిందని జగన్ వివరించారు. మోటారు వాహనాల పార్కింగ్ కు ప్రస్తుత జిల్లాకోర్టు ఆవరణ సరిపోక కోర్టు బయట మోటారు వాహనాలను నిలపడం మూలంగా అనేక సమస్యలు ఎదుర్కోవలసి వస్తున్నదని తెలిపారు. జిల్లాకోర్టుకు అవరణకు ఆనుకుని ఉన్న ఓల్డ్ విద్యాశాఖ కార్యాలయ ఖాళీ స్థలం జిల్లా న్యాయవ్యవస్థ అవసరాలకు అనువుగా ఉంటుందని ఆయన అన్నారు. సదరు రెండు ఎకరాల స్థలాన్ని న్యాయవ్యవస్థ కు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించే విధంగా సహకరించాలని జగన్ విన్నవించారు. దీనికి శాసనసభ్యులు భూపతి రెడ్డి న్యాయార్థులు, న్యాయవాదులు, న్యాయమూర్తులు, న్యాయశాఖ సిబ్బంది విశాల ప్రయోజనాలు ఇమిడి ఉన్నందున తాను సంపూర్ణంగా సహకరిస్తానని హామి ఇచ్చారు.

వేగుచుక్క

# యువత భవిష్యత్తు తీర్చిదిద్దేది గ్రంథాలయాలు.

## - రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ.





**వేగుచుక్క న్యూస్, కామారెడ్డి, నవంబర్ 20:**

యువతకు భవిష్యత్తు తీర్చిదిద్దేది గ్రంథాలయాలు అని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ అన్నారు. కామారెడ్డి 57వ జాతీయ గ్రంథాలయ ముగింపు వారోత్సవాల సందర్భంగా బుధవారం జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ, యువతకు భవిష్యత్తు కల్పించేది గ్రంథాలయాలు అని, గ్రంథాలయాల్లో అన్ని సౌకర్యాలు కల్పించి ఉద్యోగ పోటీ పరీక్షలకు అవసరమైన మెటీరియల్ సమకూర్చడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం అందించే తోడ్పాటుతో పాటు దాతల సహకారంతో గ్రంథాలయాల్లో యువతకు, విద్యార్థులకు అవసరమైన పుస్తకాలు, పోటీ పరీక్షల మెటీరియల్ సమకూర్తున్నమని తెలిపారు. యువత ఈ సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని పోటీ పరీక్షల్లో ప్రతిభ కనబరచి, ఉద్యోగ అవకాశాలను సంపాదించాలని తెలిపారు. అదనంగా అవసరమైన భవన నిర్మాణానికి, ఇతర నిధుల కోసం ముఖ్యమంత్రి తో మాట్లాడి జిల్లాలోని గ్రంథాలయాలకు స్వంత భవనాలు, వైఫై, పుస్తకాలు, సౌకర్యాలకు చర్యలు తీసుకొంటామని తెలిపారు. ప్రస్తుతం ప్రభుత్వం పలు పోటీ పరీక్షలు నిర్వహించి 51,000 ఉద్యోగాలు కల్పించడం జరిగిందని తెలిపారు. ఉపాధ్యాయ, పోలీసు, మెడికల్ తదితర శాఖల్లో నియామకాలు చేపట్టామని తెలిపారు. 120 కోట్లతో సమీకృత రెసిడెన్షియల్ స్కూల్ లో భవనాలు నిర్మిస్తున్నామని తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకొని మంచి భవిష్యత్తు సాధించాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ, గత వారం రోజుల నుండి గ్రంథాలయ వారోత్సవాల నిర్వహించుకోవడం జరుగుతున్నదని, రంగోలి, వ్యాస రచన, మెహందీ, చిత్ర లేఖనం వంటి పోటీలు విద్యార్థులకు నిర్వహించడం జరిగిందని అన్నారు. గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని యువతను కోరారు. గ్రంథాలయాల్లో రానున్న కాలంలో సౌకర్యాలను కల్పించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఎం. చంద్ర శేఖర్ రెడ్డి మాట్లాడుతూ, వారం రోజుల నుండి జరుగుతున్న వారోత్సవాలలో 25 స్కూల్ పిల్లలు పాల్గొన్నారని తెలిపారు. వారికి వివిధ పోటీలను నిర్వహించామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన పలు ఉద్యోగ నియామకాల్లో 200 మందికి ఉద్యోగాలు రావడం జరిగిందని, వారందరూ ఈ గ్రంథాలయాల్లో చదువుకున్నవారు అని తెలిపారు. దాతల సహకారంతో పుస్తకాలు కొనుగోలు చేశామని, వై ఫై సౌకర్యం కల్పించబడిందని తెలిపారు. దోమకొండ, బీబీపేట్, మాచారెడ్డి వంటి గ్రంథాలయాలు అద్దె భవనాల్లో నడిపిస్తున్నామని వాటికి స్వంత భవనాలను ఏర్పాటుకు సహకారం అందించాలని కోరారు. తొలుత పాఠశాల విద్యార్థులచే నృత్య ప్రదర్శనలు ప్రదర్శించారు. అనంతరం 200 మంది ఉద్యోగాలు పొందిన వారిని శాలువా, మెమెంటో లతో సత్కరించారు. వారోత్సవాల సందర్భంగా నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీఓ రంగనాథ్ రావు, డి ఎస్పీ నాగేశ్వర్ రావు, స్థానిక కౌన్సిలర్, వైస్ చైర్మన్, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, విద్యార్థులు, ఉపాద్యాయులు, గ్రంథాలయాల రీడర్స్, తదితరులు పాల్గొన్నారు.

# సిడిపిఒలు క్షేత్ర స్థాయిలో పర్యటించాలి.

## - జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్.






**వేగుచుక్క న్యూస్, కామారెడ్డి, నవంబర్ 20:**

సిడిపిఒ లు క్షేత్ర స్థాయిలో పర్యటించి అంగన్వాడీ కేంద్రాల పనితీరు, పిల్లల హాజరును పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సీడీపీఓ లు, సూపర్వైజర్ లు, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లల హాజరు ఆన్ లైన్లో సక్రమంగా నమోదుచేయాలని, సిడీపీఓ లు ఫీల్డ్ విజిట్ చేసి పిల్లల హాజరు శాతం పరిశీలించాలని తెలిపారు. సామ్, మామ్ పిల్లల ఆరోగ్య స్థితిగతులను పరిశీలించి అవసరమైన పక్షంలో న్యూట్రీషియన్ కేంద్రాలకు పంపించాలని అన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లోని పిల్లలకు బాలామృతమ్, మురుకులు, పాలు, గ్రుడ్లు తదితర పౌష్టికాహారం అందించాలని తెలిపారు. అంగన్వాడీ భవన నిర్మాణ పనులను సిడిపిఒ లు పరిశీలించాలని తెలిపారు. భవన నిర్మాణాలు వెంటనే పూర్తిచేయాలని పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రాల్లో టాయిలెట్స్ నిర్మాణాలను త్వరితగతిన పూర్తిచేయాలని తెలిపారు. అంతకు ముందు జిల్లా కార్యాలయంలో సిబ్బంది చేస్తున్న పనులపై సమీక్షించారు. బయోమెట్రిక్ హాజరు నిర్వహించాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి చందర్ నాయక్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. చంద్ర శేఖర్, పంచాయతీ రాజ్ ఈఈ లు దుర్గా ప్రసాద్, ఆంజనేయులు, డిప్యూటీ ఈఈ లు, సిడిపిఒ లు, సూపర్వైజర్ లు, తదితరులు పాల్గొన్నారు

# రాజు మరణం పార్టీకి తీరని లోటు.

## - అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్.

**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్, నవంబర్ 20**

నగరంలోని 17వ డివిజన్ కార్పొరేటర్ మాయావర్ సవిత భర్త రాజు అనారోగ్య కారణంతో చనిపోవడం బీజేపీ పార్టీకి తీరని లోటని అర్బన్ ఎమ్మెల్యే దన్ పాల్ సూర్య నారాయణ గుప్త అన్నారు. ఇటీవల మరణించిన రాజు కుటుంబ సభ్యులను బుధవారం ఎమ్మెల్యే దన్ పాల్ పరామర్శించారు. రాజు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులతో మాట్లాడి వారికీ మనోధైర్యం చెప్పి పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఎమ్మెల్యే అన్నారు. రాజు మరణం పార్టీకి తీరని లోటని వారి పవిత్ర ఆత్మకు శాంతిచేకూరాలని కోరారు.

ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు నాగోల్ల లక్ష్మీనారాయణ,మండల అధ్యక్షులు గడ్డం రాజు, నాయకులు ప్రభాకర్, భాస్కర్, ఆనంద్, ఎస్ సి మోర్చా నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# శేఖర్ పై దాడికి కాంగ్రెస్ పార్టీకి సంబంధం లేదు.

## - నూడ చైర్మన్ కేశ వేణు.

**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్, నవంబర్ 20:**



నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నుడా చైర్మన్ కేశ వేణు ఇటీవల మేయర్ భర్త శేఖర్ పై జరిగిన సంఘటన పై బుధవారం స్పందించారు. నగరంలో జరిగిన మేయర్ భర్త శేఖర్ కు జరిగిన సంఘటన కు కాంగ్రెస్ పార్టీకి సంబంధం లేదని, అది కేవలం భూ వివాదాలతో జరిగిన సంఘటన అని ఆయన వివరించారు. గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఇచ్చిన భూములను మేయర్ భర్త శేఖర్ కబ్జా చేశాడనే ఉద్రేకంలో రసూల్ అనే వ్యక్తి మేయర్ భర్త పై దాడికి పూనుకున్నాడని, నిజానికి రసూల్ కు కాంగ్రెస్ పార్టీకి అసలు సంబంధమే లేదని పేర్కొన్నారు. వాస్తవానికి రసూల్ అనే వ్యక్తి శేఖర్ అనుచరుడని, కేవలం భూ వివాదం విషయంలో కోపంతో శేఖర్ పై దాడి చేశారని అన్నారు. ప్రజాప్రతినిధులు గాని, స్థానిక ఎమ్మెల్యే గాని మాట్లాడే ముందు ఒక్కసారి విషయాలను గమనించాలని, కాంగ్రెస్ పార్టీపై బురద చల్లడం వారికి తగదని, వాస్తవాలు ఏంటో తెలుసుకొని మాట్లాడాలని కేశ వేణు అన్నారు.

# 50 గజాల్లో 4 అంతస్తుల భవనం... కూల్చేసిన హైడ్రా

హైదరాబాద్:హైదరాబాద్ గచ్చిబౌలిలోని సిద్ధిఖీనగర్ లో నాలుగంతస్తుల భవనం పక్కకు ఒరిగింది. దీంతో అందులో నివసిస్తున్న వారు భయాందోళనతో బయటకు పరుగులు తీశారు. మంగళవారం రాత్రి ఈ ఘటన చోటుచేసుకుంది. అతి తక్కువ స్థలం 50 గజాల్లో జీ+4, పెంట్ హౌస్ నిర్మాణం చేపట్టడమే భవనం పక్కకు ఒరగడానికి కారణమని అధికారులు చెబుతున్నారు. భవనం పక్కకు ఒరగడంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు.కొండాపూర్ డివిజన్ లోని సిద్ధిఖీనగర్లో ప్లాట్ నెంబర్ 1639లో 50 గజాల స్థలంలో వి.లక్ష్మణ్, స్వప్న దంపతులు హ్యాపీ రెసిడెన్సీ పేరుతో నాలుగు అంతస్తుల భవనం, పైన పెంట్ హౌస్ నిర్మించారు. మంగళవారం రాత్రి ఈ భవనం ఒక్కసారిగా పక్కకు ఒరగడం అందులో నివసిస్తున్న వారు భయాందోళన గురయ్యారు. భవనంలో దాదాపు 50 మంది నివసిస్తున్నారు. వారంతా ప్రాణభయంతో బయటకు పరుగు తీశారు. మూడో అంతస్తులో ఉంటున్న ఇక్బాల్ హుస్సేన్ అనే వ్యక్తి భయంతో పైనుంచి



దూకడంతో తీవ్రంగా గాయపడ్డాడు. అతడిని స్థానికులు ఆసుపత్రికి తరలించారు.

భవనం పక్క భారీ గుంతలు

50 గజాల స్థలంలో రెండేళ్ల కిందట గ్రౌండ్ ఫ్లోరు, నాలుగు అంతస్తుల్లో రెండేసి గదులు, పెంట్‌హౌస్‌లో ఒక గది చొప్పున నిర్మించారు. ఈ రూములతో స్థానికంగా ఉపాధి పొందుతున్న ఈశాన్య రాష్ట్రాలకు చెందిన 50 మంది నివసిస్తున్నారు. మూడు రోజుల కిందట ఆ బిల్డింగ్ వెనుక భాగంలో మరో కొత్త భవనం నిర్మాణ పనులు మొదలయ్యాయి. మంగళవారం ఉదయం హ్యాపీ రెసిడెన్సీకి ఆనుకుని రెండు పిల్లర్లకు భారీ గుంతలు తవ్వారు. దీంతో రాత్రి 8.30 గంటల ప్రాంతంలో నాలుగంతస్తుల భవనం ఒక్కసారిగా గుంతల వైపునకు ఒరిగిపోయింది. భవనంలో నివసిస్తున్న వారు భయంతో బయటకు పరుగులు తీశారు.

**ఆరు స్లాబులు**

స్థానికుల సమాచారంతో ఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు, జీహెచ్ఎంసీ, విపత్తు నిర్వహణ అధికారులు, సిబ్బంది...హ్యాపీ రెసిడెన్సీతో పాటు దాని పక్కనున్న మరో రెండు బిల్డింగ్ లను ఖాళీ చేయించారు. వారందరినీ స్థానికంగా ఉన్న కమ్యూనిటీ హాలుకు తరలించారు.

ఒరిగిన బిల్డింగ్ ను కూల్చివేసేందుకు అధికారులు ప్రయత్నాలు చేపట్టారు. నిబంధనలకు విరుద్ధంగా 50 గజాల్లో ఆరు స్లాబులు వేయడం చూసి అధికారులు షాకయ్యారు. గదులు అగ్గిపెట్టేలను తలపిస్తున్నాయన్నారు. బిల్డింగ్ తొలిగించి, బాధ్యులపై చర్యలు తీసుకుంటామని అధికారులు స్పష్టం చేశారు.

# కాంగ్రెస్ లో మంచి నాయకులను తయారు చేసింది సేవాదల్

**దేశంలో ఆర్ఎస్ ఎస్ ను ధీటుగా ఎదుర్కొంది సేవాదల్ మాత్రమే**

**ఒక వైపు మోడీ ,మరొకవైపు అమిత్ షాలు దేశానికి పట్టిన శని**

**అఖిలభారత సేవాదల్ అధ్యక్షులు లాల్జ్ జి దేశాయ్**

**హైదరాబాద్** :సేవాదల్ శతాబ్ది ఉత్సవాలలో భాగంగా గాంధీ భవన్ లో సేవాదల్ 100 సంవత్సరాల ఉత్సవాలు ఘనంగా ప్రారంబమైనాయి. సేవాదల్ తెలంగాణా రాష్ట్ర అధ్యక్షులు మిద్దెల జితేందర్ అధ్యక్షతన జరిగిన ఈ ఉత్సవాలకు జాతీయ అధ్యక్షుడు లాల్ జి దేశాయ్ ముఖ్య అతిధిగా విచ్చేసి ప్రసంగించారు. కాంగ్రెస్ లో మంచి నాయకులను సేవాదల్ తయారు చేసిందన్నారు. సేవాదల్ ఉన్నది ప్రజలకు సేవ చేసేందుకుప్రతి సేవాదల్ కార్యకర్త కష్టపడి కాంగెస్ అభివృద్ధి కోసం పనిచేయాలిగుజరాతీలు దేశాన్ని లూటీ చేస్తున్నారుఒక వైపు మోడీ ,మరొకవైపు అమిత్ షాలు దేశానికి పట్టిన శని మోడీ,అమిత్ షాలను గద్దె దించాలని రాహుల్ గాంధీని ప్రధాని చేయాలిపిలుపు నిచ్చారు. రాహుల్ గాంధీ దేశ ప్రధాని అయ్యేవరకు ప్రతి సేవాదల్ కార్యకర్త కష్టపడి పనిచేయాలన్నారు. అనంతరం మాజీ ఎంపీ..మధుయాష్కీ గౌడ్మాట్లాడుతూ ఒక సేవాదల్ కార్యకర్తగా నేను గర్వపడుతున్నసేవాదల్ 100 సంవత్సరాల ఉత్సవాలను జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు.దేశంలో ఖీూా ను సేవాదల్ ధీటుగా ఎదుర్కొందన్నారు.తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి సేవాదల్ కీలక పాత్ర పోషించిందన్నారు.ప్రభుత్వం ఏర్పడ్డాక ఇప్పుడు కొంచెం సేవాదల్ కార్యక్రామాలు తగ్గాయని,ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు సేవా దళ్ మరింత కృషి చేయాలన్నారు.వచ్చే ఐదేండ్లు కూడా కాంగ్రెస్ తెలంగాణ లో అధికారంలోకి వచ్చేందుకు సేవాదల్ కష్టపడి పనిచేయాలిఈ కార్యక్రమం లో ఎంపీ అనిల్ యాదవ్, ప్రభుత్వ సలహాదారు కేశవ రావ్, మాజీ పీసీసీ అధ్యక్షులు వి. హనుమంతరావు, ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత,సురేందర్,మ్యాజేట్ మెహక్,ప్రకాష్,రేను కుమార్,దయాకర్, రామ కాంత్ పాల్గొన్నారు .

# దేశ రాజధాని మార్చాలంటూ కొత్త డిమాండ్

తిరువనంతపురం:దేశ రాజధాని ఢిల్లీలో కాలుష్యం తారాస్థాయికి చేరుతోంది. ఇక్కడ విపరీతంగా కాలుష్యం నమోదవుతోంది. చుట్టుపక్కల పరిశ్రమలు.. హర్యానా, పంజాబ్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన రైతులు తమ పంట వ్యర్థాలను తగలబెట్టడం వల్ల విపరీతంగా కాలుష్యం నమోదవుతున్నది. దీనికి చలి కూడా తోడు కావడంతో ఢిల్లీలో గాలి నాణ్యత మరింత క్షీణించింది. దీంతో అక్కడి ప్రజలు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు.. వృద్ధులు, చిన్నారులు శ్వాస కోశ సంబంధిత వ్యాధుల బారిన పడుతున్నారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ సభ్యుడు శశి థరూర్ వినూత్న డిమాండ్ తెరపైకి తీసుకువచ్చారు. " ఢిల్లీలో కాలుష్యం విపరీతంగా పెరుగుతుంది. గాలి పీల్చడానికి అనువుగా లేకుండా పోతుంది. చాలామంది శ్వాస కోశ సంబంధిత వ్యాధుల బారిన పడి ఇబ్బంది పడుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో దేశ రాజధానిగా ఢిల్లీ నగరాన్ని కొనసాగించాలా?" అంటూ ఆయన ప్రశ్నలు లేవనెత్తారు.ఢిల్లీలో వాయు కాలుష్యం పెరుగుతోంది. ఈ ఏడాది మరింత ప్రమాదకర స్థాయికి చేరుకుంది. గాలి నాణ్యత సూచి ఏకంగా 500 మార్క్ ను చేరుకుంది.. ఈ వాయు కాలుష్యానికి దట్టమైన పొగ మంచు తోడైంది. దీంతో గాలి నాణ్యత అధ్వానంగా మారింది. వాయు కాలుష్యం వల్ల ప్రజలు తీవ్రమైన అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో శశిథరూర్ కేంద్రంపై తీవ్రస్థాయిల విమర్శలు చేశారు.. ఇలాంటి పరిస్థితుల్లో ఢిల్లీ నగరాన్ని దేశ రాజధానిగా ఎందుకు కొనసాగించాలని ఆయన ప్రశ్నించారు. " ఢిల్లీ ప్రపంచం లోనే అత్యంత కాలుష్య నగరంగా నిలిచింది. ఇక్కడ అత్యంత ప్రమాదకర కాలుష్య కారకాలు నాలుగు రెట్లు పెరిగాయి. ప్రపంచంలో అత్యంత కాలుష్య నగరాల్లో బంగ్లాదేశ్ రాజధాని ఢాకా రెండో స్థానంలో ఉంది. ఆ నగరంతో పోల్చి చూస్తే ఢిల్లీలో ఐదురెట్ల స్థాయిలో ప్రమాదకర కాలుష్యం ఉంది. కొన్ని సంవత్సరాలుగా ఇదే పరిస్థితి కొనసాగుతోంది. కేంద్రం పట్టించుకోవడం లేదు. ఇది అత్యంత విడ్డూరంగా ఉంది. నవంబర్ నుంచి జనవరి వరకు ఢిల్లీ నగరంలో నివాసం ఉండడానికి అవకాశం లేకుండా పోతోంది. ఇక మిగతా రోజుల్లోనూ ఇక్కడ జీవన సాగించడం అంతంత మాత్రం గానే ఉంది. ఇలాంట ి పరిస్థితుల మధ్య ఢిల్లీని దేశ రాజధానిగా ఎందుకు కొనసాగించాలి" అని శశి థరూర్ ట్విట్టర్ వేదికగా



ప్రశ్నించారు.ఢిల్లీలో కాలుష్యం పెరిగిన నేపథ్యంలో ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 500 మార్క్ కు చేరుకుంది. మంగళవారం ఉదయం ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 494 కు చేరుకుందని అధికారులు చెబుతున్నారు. నవంబర్ నెలలో ఇదే అత్యధికమని వారు వివరిస్తున్నారు.